www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 24 నవంబర్ 2023

5

తిరుపతి

27న బ్రేక్ దర్శనాలు రద్దు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో 27వ తేదీన(సోమవారం) పరిపాలన కారణాల వల్ల బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. 26వ తేదీన(ఆదివారం) సిఫారసు లేఖలు స్వీకరించబడవు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని టిటిడి ఓ ప్రకటనలో కోరింది.

పకడ్బందీగా ప్రధాని పర్యటన ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రెండు రోజుల తిరుమల, తిరుపతి పర్యటన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 26, 27 తేదీలలో తిరుపతి జిల్లాకు విచ్చేయనున్నారని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో భారత ప్రధాన మంత్రి తిరుపతి జిల్లా పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జె.సి డి కె బాలాజీ, జేఈఓ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవోలు, అదనపు ఎస్పీలు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన సాయంత్రం 6.55 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి ప్రధాని నరేంద్రమోడీ చేరుకుంటారని, అనంతరం రోడ్డు మార్గాన తిరుమల చేరుకొని రాత్రి బస చేసి మరుసటి దినం 27న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని రేణిగుంట విమానాశ్రయం నుండి ఉదయం 10:25 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్టు డాక్టర్లు ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, 108, సేఫ్ రూమ్, తదితరాలు ఏర్పాటు ఉండాలని సూచించారు. అలాగే ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ ఏర్పాటు, తగినంత లైటింగ్, రవాణా శాఖ వాహనాల ఫిట్నెస్ చెక్, కమ్యూనికేషన్ ప్లాన్ ఇంటర్నెట్ టెలిఫోన్ సదుపాయాలు, పోలీసు శాఖ ద్వారా పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఉండాలని, శానిటేషన్ ఏర్పాట్లు సంబంధిత అధికారులు పక్కాగా ఉండేలా చూడాలని, అవసరమైన చోట బారికేడింగ్, రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. భారత ప్రధాని పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ రానున్నారని వాటికి సంబంధించిన ఏర్పాట్ల కొరకు అధికారులకు విధులు కేటాయించాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రధాని పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు ఏర్పాట్లను రేణిగుంట విమానాశ్రయం మొదలుకొని, భారత ప్రధాని పర్యటించు అన్ని ప్రాంతాలలో తగినంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు కులశేఖర్, వెంకటరావు, రాజేంద్ర, ఆర్డిఓలు నిశాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్రముని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, కోదండరామిరెడ్డి, శ్రీనివాసులు, భవాని, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ బసవరాజ పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమావేశం

సిఆర్ఎస్ గేట్ మీటింగ్‌లో ప్రసంగిస్తున్న సిహెచ్ నర్సింగరావు

రైల్వే ప్రైవేటీకరణ దేశద్రోహమే..!!

సిఆర్ఎస్ 'గేట్ మీటింగ్'లో సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకుండా అక్కడ కార్మికులు ఐక్య పోరాటాలతో తిప్పికొడుతున్నారని, అదే తరహాలో రైల్వే ప్రైవేట్‌పరం కాకుండా ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. రైల్వేను ప్రైవేటీకరించడం దేశద్రోహం అవుతుందన్నారు. గురువారం రేణిగుంట రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ ఆవరణంలో సాయంత్రం కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. రైల్వే కార్మికులను ఉద్దేశించి నర్సింగరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థలు అమ్మకానికి పెట్టారని గుర్తు చేశారు. ఇందులో బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, ఓఎన్జిసి గ్యాస్, బ్యాంకింగ్ వంటి రంగాలు ప్రైవేట్ పరం చేసి అదాని, అంబానీలకు కట్టబెట్టేందుకు పూనుకున్నారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కుట్ర చేశారని, అక్కడ వేయి రోజులుగా కార్మికులు ఐక్యంగా పోరాటంతో ఒక్క శాతం కూడా విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాలేదని గుర్తు చేశారు. రైల్వేలను ప్రైవేటుపరం చేయడానికి మోడీ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టిందని. కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడితే ప్రైవేట్ పరాన్ని అడ్డుకోవచ్చని చెప్పారు. రైల్వే ని వ్యాపార సంస్థగా మార్చడానికి దేశంలో ఉన్న 400 రైల్వే స్టేషన్లను అదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు, చర్యలు తీసుకున్నారని. కార్మిక వర్గం మౌనంగా ఉండకుండా ఐక్యతతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ గుజరాత్ లో కొన్ని రైల్వేస్టేషన్లో ప్రైవేటుపరం చేశారని అయితే అక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో కూడా పలు పోర్టులను అదానికి కట్టబెట్టారని గుర్తు చేశారు. ఇటీవల దేశంలో జరిగిన రైలు ప్రమాదానికి రైల్వేలో కొన్ని విభాగాలను ప్రైవేట్‌పరం చేయడమేనన్నారు. రైల్వేలో ఖాళీగా ఉన్న మూడు లక్షల 50 వేల పోస్టుల భర్తీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. రైల్వేలో భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని, సబ్సిడీలను కొనసాగించాలని, ప్యాసింజర్ రైళ్లు నడపాలని రైల్వే కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రేణిగుంట సిఆర్ఎస్ కార్మికులు పని ఒత్తిడికి గురవుతున్నారని, ఇక్కడ ఉన్న ఖాళీలను వెంటనే కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిఆర్ఎస్ సామర్థ్యాన్ని పెంచి, యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేరత్నకుమార్ మాట్లాడుతూ రైల్వే ప్రైవేట్ కాకుండా తమ సంఘం ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ రైల్వే ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం నాలుగేళ్ల నుంచి కసరత్తు చేస్తోందని, దీన్ని సిఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. రైళ్ల ప్రమాదానికి కారణం మోడీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రైల్వేల అభ్యున్నతికి మోడీ ప్రభుత్వం కషి చేయడం లేదన్నారు. అదాని అంబానీల కోసమే రైల్వే ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. రైల్వే కార్మికులు పెద్ద ఎత్తున ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు అంగేరి, పుల్లయ్య, జిబిఎస్ మన్యం, ఓ వెంకటరమణ, హరినాథ్, టి సుబ్రహ్మణ్యం, రేణిగుంట సిఆర్ఎస్ మజ్దూర్ యూనియన్ నాయకులు సురేంద్ర రెడ్డి, మునెయ్య, సూర్యనారాయణ, రమణ పాల్గొన్నారు

అంగన్వాడీల నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

అంగన్వాడి వర్కర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై డిసెంబరు 8 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. తిరుపతి యశోదా నగర్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో అంగన్వాడీ యూనియన్లతో రౌండ్ టేబుల్ సమావేశం గురువారం ఉదయం ఎస్. వాణిశ్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిహెచ్ నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని గుర్తు చేశారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ హామీని మరచి బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అంగన్వాడీలను మనుషులుగా కూడా చూడడం లేదని, కనీసం కార్మికులుగా గుర్తించి కార్మిక హక్కులను కల్పించమని కోరినా పట్టించుకోవడంలేదని వివరించారు. యాప్‌ల భారంతో తీవ్రమైన ఇబ్బందులను అంగన్వాడీ కార్మికులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకష్ణ, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. హరికష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, అంగన్వాడీ యూనియన్ నేతలు ప్రియదర్శిని, నాగరాజమ్మ, సుశీలమ్మ, ఎన్ డి రవి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల రౌండ్‌టేబుల్ సమావేశం

మీ గుంతే ప్రాణం తీసింది

కేశవరెడ్డి ఇంటిముందు నిరసన

ప్రజాశక్తి - కోట

స్వర్ణముఖి నది ఇసుక రీచ్‌లో యంత్రాలతో తీసిన గుంత వల్లే మస్తానయ్య ఊపిరాడక మృతిచెందాడని బంధువులు ఆరోపిస్తూ గుంతలకు కారణమైన కేశవరెడ్డి ఇంటి ముందు గురువారం నిరసన తెలిపారు. కోట మండలం గూడలి పంచాయతీ దక్షిణ పొలం ప్రాంతానికి చెందిన పాల్లోలు మస్తానయ్య (40) రోజులా స్వర్ణముఖి నదిలో ఎడ్ల బండితో ఇసుక తీసుకెళ్లేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఉన్న గుంతను అతను గమనించలేదు. ప్రమాదవశాత్తు మస్తానయ్య జారి గుంతలో పడి ఊపిరాడక మృతిచెందాడని గమనించిన స్థానికులు అతనిని గుంటలో నుంచి వెలికి తీసే సమయానికే అతను మృతిచెంది ఉన్నాడు. ఆగ్రహించిన మస్తానయ్య బంధువులు గుంతలు ఏర్పడటానికి కారణమైన గూడలి గ్రామానికి చెందిన కేశవరెడ్డి యంత్రాల సాయంతో అక్రమంగా ఇసుక ఎత్తుకుపోవడం వల్ల ఏర్పడిన గుంతలేనని భావించి మస్తానయ్య మృతదేహాన్ని

తీసుకెళ్లి అతని ఇంటిముందు నిరసన తెలిపారు. మస్తానయ్యకు భార్య, నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. పోలీసులు రంగంలోకి దిగి మృతదేహాన్ని కోట ప్రభుత్వ ఆస్పత్రికి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిఎంను కలిసిన చీర్ల కిరణ్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తితిదే ఉద్యోగుల చిరకాల కల అయినటువంటి ఇంటి స్థలాలను మంజూరు చేసినందుకు కతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ జిఓ విడుదల చేసిన కారణంగా తితిదే లో పనిచేసే సుమారు 700 మందికి లబ్ది చేకూరిందని తెలుపుతూ ధన్యావాదాలు తెలిపారు. తితిదే ఉద్యోగులకు శ్రీవారి బ్రహ్మోత్సవ బహుమానం ఫైల్ ను త్వరగా ఆమోదించాలని, సి పి ఎస్, జిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. పైన తెలిపిన విజ్ఞప్తుల పై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని చీర్ల కిరణ్ తెలిపారు.

శ్రీశ్రీ ప్రచార విభాగం కార్యదర్శిగా అరవ జయపాల్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అయిన , శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో సాహితీ కళా ఉత్సవాలు 2023, డిసెంబర్ నెల 16 ,17 తేదీల్లో నాన్ స్టాప్ గా 24 గంటల సాహితీ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం నందు జరగనున్న ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం పలువురు కవులు, రచయితలు, జానపద గాయకులు , ఇతర కళాకారులు పాల్గొంటారు. ఇంత పెద్ద కార్యక్రమానికి అరవ జయపాల్‌ను తిరుపతి జిల్లా ప్రచార విభాగం కార్యదర్శిగా ఎంపిక చేశారు.

వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా...

తల్లుల ఖాతాల్లో రూ.4.42 కోట్లు జమ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జూలై 2023 –సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద రూ. 81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని గురువారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం, తాడేపల్లి నుండి వర్చువల్ విధానంలో కంప్యూటర్ బటన్ నొక్కి అర్హులైన లబ్ధిదారుల తల్లుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జమ చేశారు. తిరుపతి జిల్లా ఆర్డీఓ తిరుపతి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి సంబంధిత అధికారులు, లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైయస్సార్ కళ్యాణమస్తు, వై.యస్.ఆర్ షాది తోఫా కింద 535 మంది లబ్ధిదారులకు సుమారు రూ.4.42 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ల కింద అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని అన్నారు. జిల్లాలో లబ్ధి పొందిన వారిలో బిసి కులానికి చెందిన విభిన్న ప్రతిభావంతులకు నలుగురికి రూ.6లక్షలు, బిసి కులాంతర వివాహ లబ్ధిదారులు 13 మందికి 10.20 లక్షలు, బి సి కులానికి చెందిన 225 మందికి 1.30 కోట్లు, ఎస్సీ విభిన్న ప్రతిభావంతులు వివాహ లబ్ధిదారులకు ఒకరికి 1.50 లక్షలు, ఎస్సీ కులాంతర వివాహ లబ్ధిదారులకు 12 మందికి. రూ.14.40 లక్షలు, ఎస్సీ లబ్ధిదారులకు 251 మందికి 2.51 కోట్లు, ఎస్టీ లబ్ధిదారులకు 23 మందికి 23 లక్షలు, ఎస్టీ కులాంతర వివాహ లబ్ధిదారులకు ఒక్కరికీ 1.20 లక్షలు, ఓసి లబ్ధిదారులు 5 మందికి 5 లక్షలు లబ్ధి వెరసి మొత్తం జిల్లాలో 535 మంది లబ్ధిదారులకు సుమారు 442.30 లక్షలు లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పథక సంచాలకులు డి ఆర్ డి ఏ జ్యోతి, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ సాధికార ఇంఛార్జి అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సూర్యనారాయణ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, డిఆర్డిఎ, మెప్మ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువులు పంపిణి

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి మునికష్ణ నాయుడు ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్బు కార్యదర్శి ఎస్.కె. ముబారక్ బాషా పుట్టినరోజు పురస్కరించుకొని తిరుపతికి సమీపంలోని ఆశ్రయ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (ఆర్ఫనేజ్– ఓల్డ్ ఏజ్ హోమ్) నందుగల వద్ధులకు ,శారీరక, మానసిక దివ్యాంగులకు అవసరమైన నిత్యవసర సరుకులు, వస్త్రములు, పళ్ళు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్లబ్బు అధ్యక్షులు మునికష్ణ నాయుడు మాట్లాడుతూ ముబారక్ భాషా తన పుట్టినరోజు వేడుకలను ఎలాంటి ఆసరా లేని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. దాదాపు 15 వేల రూపాయల విలువ చేయు నిత్యవసర సరుకులను, వస్త్రములను ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముబారక్ భాషా తో కలిసి పదవ తరగతి చదివిన స్నేహితులు కూడా పాల్గొని తమకు చదువు చెప్పిన కళావతి మేడం గౌరవార్థం ఓల్డ్ ఏజ్ హోమ్ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వినోద్ వెంకటాచలం, సభ్యులు: జి .సురేష్, మేరీ , ఆశ్రమ నిర్వాహకులు శోభారాణి పాల్గొన్నారు.

ఫ్రాంక్లిన్ ఈవి షోరూం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రాంక్లిన్ ఈవి షో రూమ్ ను తిరుపతి కార్పొరేషన్ మేయర్ దంపతులు డాక్టర్ శిరీష, డాక్టర్ మునిశేఖర్ ప్రారంభించారు. స్థానిక లీలా మహల్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన షోరూంను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం ఆ షోరూం అధినేతలు అప్పలనాయుడు, వెంకటరమణ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా తిరుపతి నగరంలో ఎలక్ట్రికల్ వ్యాపార రంగంలో నాణ్యమైన వస్తువులు అందజేస్తూ వినియోగదారుల మన్ననలు పొందామన్నారు. 12 సంవత్సరాల క్రితం వి ఎన్ మొబైల్స్‌ను తిరుపతిలో ఏర్పాటు చేశామన్నారు. మూడు సంవత్సరాల క్రితం తిలక్ రోడ్లో విఎన్ మొబైల్స్ అండ్ డిజిటల్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం అన్నమయ్య సర్కిల్ వద్ద మరో బ్రాంచ్ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు తాజాగా లీలా మహల్ సర్కిల్ వద్ద ఫ్రాంక్లిన్ ఎలక్ట్రికల్ బైక్స్ షో రూమ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ వద్ద అందరికన్నా ధర తక్కువ, మన్నిక ఎక్కువ ఉంటుందన్నారు. 120 కిలోమీటర్ల మైలేజ్ ఇచ్చే బైకులు అందుబాటులో ఉంచామన్నారు. స్పీడ్ చార్జింగ్, యాంటీ తెఫ్ట్, నావిగేషన్, రివర్స్ మోడ్, పార్కింగ్ మోడ్, సౌకర్యాలు గల బైకులను అందిస్తున్నామన్నారు. ఒక్కసారి చార్జింగ్ కు కేవలం పది రూపాయలు మాత్రమే అవుతుందని, డీల్ బ్యాటరీ సౌకర్యం కల్పిస్తున్నామని, దీని ద్వారా 200 కిలోమీటర్ల మైలేజ్ లభిస్తుందన్నారు. దీంతోపాటు తమవద్ద లాప్టాప్‌లు, ఏసీ మిషన్లు, మొబైల్స్ లభ్యమవుతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తులసి యాదవ్ పాల్గొన్నారు.

శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుమల

లోక కళ్యాణార్థం భవిష్యత్తులో టీటీడీ మరిన్ని భక్తి చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అలిపిరి సమీపంలోని సప్త గో ప్రదక్షిణ మందిరంలో గురువారం ఉదయం శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఛైర్మన్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ తరతరాలుగా సనాతన హైందవ సంస్కృతిలో హోమానికి విశేష ప్రాధాన్యత ఉందన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీవారి పాదపద్మముల వద్ద ఈ హోమ కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంతో ఖర్చు, శ్రమ తో కూడిన హోమ కార్యక్రమాన్ని భక్తుల కోసం తక్కువ ఖర్చుతో ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం 9 నుండి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. సప్త గో ప్రదక్షిణ మందిరం నందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హోమ వేదిక వద్ద ప్రతిరోజూ 100 మంది గహస్తులు పాల్గొనేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఆన్లైన్లో డిసెంబర్ 31వ తేదీ వరకు హోమం టికెట్లు బుక్ అయ్యాయని తెలిపారు.

భక్తులు వర్చువల్ గానూ ఈ హోమ కార్యక్రమంలో పాల్గొనవచ్చన్నారు. దాత సహకారంతో త్వరలో దాదాపు 500 మంది గహస్తులు కూర్చుని ఈ హోమ కార్యక్రమంలో పాల్గొనేలా వేదికను నిర్మించనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ, భగవంతుని ఆరాధించే అనేక పద్ధతుల్లో హోమ కార్యక్రమం అత్యంత ప్రాసస్యమైందని తెలిపారు. హోమం చేయడం, గానం చేయడం ద్వారా భగవంతుని త్వరగా చేరుకోవచ్చన్నారు. ఎస్వీ వేద విశ్వ విద్యాలయం నుంచి గురువారం ఉదయం ఏడు గంటలకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ప్రారంభోత్సవ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎవి ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్టాండ్‌లో వసతులు కరువు

- బస్టాండ్ గుంతలమయం
- చీకటి పడితే కానరాని వెలుతురు
- చినుకు పడితే బస్సులు రావు

ప్రజాశక్తి -బాలాయపల్లి : ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొంది. వెంకటగిరి – గూడూరు రహదారి పక్కనే ఉన్న బస్టాండ్ విశాల ప్రాంగణం ఉన్నా..అక్కడ బస్సులు ఆగే పరిస్థితి లేదు. మండలం చుట్టు పక్కల ఉన్న సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు అక్కడ కనీస వసతులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ పందులు, కుక్కలు సంచరిస్తుంటాయి.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

ప్రభుత్వాలు, నాయకులు మారినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా బాలాయపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఉంది. పరిస్థితి అధ్వానంగా తయారైంది. రాష్ట్ర రహదారికి ఆనుకుని ఉన్న బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేని పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ప్రతిఫలం లేకుండా పోయింది. కూర్చునేందుకు కుర్చీలు లేవు. రాత్రైతే వెలుతురు రాదు.. ఆ ప్రాంగణం కుక్కలు, పందులకు నెలవుగా మారింది.

చినుకు పడితే చిత్తడే

వర్షాలు పడితే ఇక్కడి పరిస్థితి మరీ దారుణంగా తయారవుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. స్థానికులు అప్పుడప్పుడూ ఓ నాలుగు ట్రాక్టర్ల మట్టి పోసి మమ అనిపించుకుంటారని ఆరోపిస్తున్నారు. బస్టాండ్ లోపలికి బస్ రావాలన్నా, పోవాలన్నా ప్రయాణికులకు, డ్రైవర్లకు కత్తి మీద సాముగా మారింది. బస్టాండ్ ప్రారంభం నుంచి ఏ పనులు చేసిన దాఖలాలు లేవు. ఎలాంటి సౌకర్యాలు లేవని ప్రయాణికులు అంటున్నారు.

ప్రయాణికులకు తప్పని కష్టాలు

బాలాయపల్లి మీదుగా నిత్యం వందలాది బస్సులు ప్రయాణిస్తూ ఉంటాయి. కొన్ని సర్వీసులైతే గుంతల కారణంగా బస్టాండ్‌లోకి రాకుండానే వెళ్తున్నాయి. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పేరుకే బస్టాండ్ అని ఎలాంటి సౌకర్యాలు లేవని ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి

బస్సు వస్తే... పెద్ద ఎత్తున బురద లేస్తుంది. ఇక గుంతలు బాబోయ్ వుండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆర్టీసీ డ్రైవర్లు వాపోతున్నారు. గుంతలమయంగా మారిన బస్టాండ్‌లోకి బస్సులు రావాలంటే ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుకోవడమేనని వాపోతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా బస్టాండ్ ఇలాగే ఉండటం ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రాంగణాన్ని బాగుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై వెంకటగిరి డిపో మేనేజర్ వివరణ కోసం ఫోన్ చేయగా అందుబాటులో లేరు.

అన్ని సమస్యలే..

చిన్నపాటి వర్షం వచ్చినా మోకాలు లోతు బురద వల్ల మండల కేంద్రంకు వచ్చే ప్రజల బస్టాండ్ లో బస్సు

ఎక్కాలంటేనే నరకం కనిపిస్తోంది..
- ఆశోక్ అంబలపూడి, ప్రయాణికుడు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పద్మావతి విద్యార్థినుల ప్రతిభ

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భువనేశ్వరి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి అభినందించి ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ని అందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు మనిషి శక్తిని కొత్త పుంతలు తొక్కించడంతోపాటు మనోరంజక సాధనలో ముఖ్య భాగమని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు డి.మునివేని సీతాలక్ష్మి, రెజ్లింగ్ గోల్డ్ మెడల్, జిమ్నాస్టిక్స్ లో బ్రాంజ్ మెడల్, జి గంగానీలవతి సిఐసి రెజ్లింగ్ లో సిల్వర్ మెడల్, టి. ఆరతి సిఐసి, కరాటేలో సిల్వర్ మెడల్, టెక్వాండో బ్రాంజ్ మెడల్, కె పల్లవి బైపీసీ, కరాటేలో బ్రాంజ్ మెడల్, ప్రథమ సంవత్సరం విద్యార్థినులు చాతుర్య, సిఐసి జిమ్నాస్టిక్స్ లో గోల్డ్ మెడల్, సి వైశాలి రెజ్లింగ్ లో సిల్వర్ మెడల్, 2 గోల్డ్ మెడల్స్ 4 సిల్వర్ మెడల్స్ 2 బ్రాంజ్ మెడల్స్ ఇందులో గోల్డ్ మెడల్స్ సాధించిన ఇద్దరు విద్యార్థినులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థినులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రిన్సిపాల్, డాక్టరు జయమ్మ, అధ్యాపకులు అభినందించారు.

విజేతలకు బహుమతి అందిస్తున్న విఎస్‌యు పరిశీలకులు వెంకటేశ్వర్లు

ముగిసిన అంతర్ రాష్ట్ర కళాశాలల పోటీలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని కొనసాగుతున్న అంతర కళాశాలల ఆటల పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ క్రీడా పోటీలలో ఫుట్ బాల్ విజేతగా శ్రీ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల, రన్నర్ గా జవహర్ భారతి డిగ్రీ కళాశాల లు నిలిచాయి. అనంతరం పలు విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ పరిశీలకులు వెంకటేశ్వర్లు బహుమతులు అందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువు లోనూ రాణించాలన్నారు. ఈ క్రీడల పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నారాయణ రావు, అధ్యాపక, అధ్యాపకేతరులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా సాయం పంపిణీ

వైయస్‌ఆర్ బీమా సాయం అందిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు గ్రామానికి చెందిన కె బత్తయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యం తో హఠాత్తుగా మరణించారు. ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లగా సర్పంచ్ మోహన్ ప్రియ స్పందించి వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా వైయస్సార్ బీమాకు దరఖాస్తు చేయగా జగనన్న ప్రభుత్వం తక్షణ సాయం కింద 10వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని సర్పంచ్ మోహన్ ప్రియ, సచివాలయం సిబ్బంది కలిసి బత్తయ్య కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లోకమని, వెల్ఫేర్ అసిస్టెంట్ విష్ణు ప్రియ, వాలంటీర్ రవి పాల్గొన్నారు.

ఏర్పేడు : మండలంలోని యండి పుత్తూరు గ్రామ హరిజనవాడకు చెందిన తాతి సుబ్బరామయ్య గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయాన్ని సర్పంచ్ మోహన ప్రియ యంఎల్ఏ కార్యాలయానికి మండల ఇంచార్జి కిషోర్ కుమార్ రెడ్డి ద్వారా తెలిపారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ మధుసూదన రెడ్డి ఆదేశాల మేరకు మండల ఇంచార్జి కిషోర్ కుమార్ రెడ్డి ద్వారా సుబ్బరామయ్య కుటుంబానికి అంత్యక్రియలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఎస్వీయూ ఆస్తులను పరిరక్షించుకుందాం..: ఎస్‌ఎఫ్‌ఐ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి సంబంధించిన ఆస్తుల పరిరక్షణ లో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతరులు భాగస్వామ్యం కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ముద్రించిన కరపత్రాలను గురువారం ఎస్వీయూ లోని అన్నమయ్య భవనం దగ్గర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మాధవకృష్ణ మాట్లాడుతూ ఎస్వీయూ అధికారులు తీసుకున్న క్యాంపస్ వ్యతిరేక నిర్ణయాలను విద్యార్థులు సిబ్బందికి తెలిసి వారిని కూడా ఈ ఆస్తుల పరిరక్షణలో భాగస్వామ్యం చేయాలని కోరారు. భూములు, భవనాలు అధికారుల సొంత ఆస్తులు లాగా ధారాదత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంచి మఠానికి కేటాయించిన భూమి విషయంలో టిటిడికి అభ్యంతరం తెలిపామన్నారు. క్యూబేషన్ సెంటర్ కి కేటాయించిన భవనం విద్యార్థుల తరగతి గదులకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్వీయూ లో నిర్మిస్తున్న కమిషనర్ గెస్ట్ హౌస్ నిర్మాణం ఆపాలని, అదనపు సెల్ టవర్ లను తొలగించాలని అధికారులు స్పందించకపోతే జరిగే పరిణామాల కు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు భగత్ రవి, ఉపాధ్యక్షులు అశోక్ హరిత, నాయకులు వినోద్, అజయ్ ,సాయి, కిరణ్, కుమార్, పవన్ , వెంకటేష్, నిత్య పాల్గొన్నారు.

రూ.40 లక్షలతో పార్థు కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ వైద్యశాల



ప్రజాశక్తి - రేణిగుంట : రాయలచెరువు పార్థు కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో వైద్యశాలను నిర్మించినట్లు రాయల్ చెరువు పార్థు కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అమ్మ పౌల్ట్రీ ఫార్మ్ అధినేత ఆర్ డి సుబ్రహ్మణ్యం రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రేణిగుంట మండలంలోని విప్పమను పట్టెడు గ్రామ పంచాయతీ రాయల చెరువు పార్థు కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన ఆసుపత్రిని పార్థు కిరణ్ జయంతి సందర్భంగా ఆర్ డి సుబ్రహ్మణ్యం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో రాయల చెరువు పార్ధు కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందడుగు వేసిందన్నారు. తన కుమారుడు పార్ధు కిరణ్ జ్ఞాపకార్థం ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో ఆసుపత్రిని నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. విప్పమానుపట్టెడు చుట్టుపక్కల గ్రామాల తండ్లం బ్రాహ్మణ పట్టు పాడిపేట సూరప్పకశం కాయంపేట ప్రజలకు వైద్య సేవలు అందించడానికి రాయల చెరువు పార్ధు కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆస్పత్రి నిర్మించినట్లు తెలిపారు. ఆస్పత్రిలో ప్రజలకు ఉచితంగా వైద్య పరమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజలకు ఉచితంగా వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తామన్నారు. సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ రాయల చెరువు పార్ధు కిరణ్ ఆసుపత్రి పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 500 మందికి అన్నదానం చేశారు. ఎంపిటీసీ శశికిరణ్ మాట్లాడుతూ గ్రామానికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న ట్రస్ట్ అధినేత ఆర్డి సుబ్రహ్మణ్యం రెడ్డి సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డిని శాలువ తో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి సుబ్రహ్మణ్యం రెడ్డి సతీమణి ఆర్ ప్రమీల, ఆయన కుమార్తె ఆర్ భాను, రాయల్ చెరువు పార్ధు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గ్రామ పంచాయతీ చుట్టుపక్క ప్రజలు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తపాలా శాఖ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా కార్యా లయ సూపరింటెండెంట్ కుమార్ సూచించారు. భీమవరం నుండి ఉద్యోగోన్నతిపై వచ్చిన గూడూరులోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఆయన సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కుమార్ మాటా ్లడుతూ తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న పథకా లు, ఇన్సూరెన్స్ లను సమీపంలోని తపాలా కార్యాలయాల్లో తెలుసుకుని ప్రయోజనం పొందాలని తెలిపారు.

మురికి గుంతలుగా సీసీ రోడ్లు

మురుగు గుంతగా మారిన సిసి రోడ్డు

ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని పాత వీరాపురం గ్రామ వంచాయతీలోని పలు సీసీ రోడ్లు చిన్నపాటి వర్షానికే మురి కి గుంతల్లా మారుతున్నాయి. ప్రభుత్వ స్కూలుకి, సచివా లయానికి వెళ్లే పిల్లలు, గ్రామస్తులు పాచిపట్టి నీటిలో జారి పడి ప్రమాదానికి గురవు తున్నారు. ఇది బాధాకరమని గ్రామస్తులు, పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ అధికారులు వెంటనే గుర్తించి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుల కోరుతున్నారు.

28న ఏర్పేడు మండల సమావేశం

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయియంలో ఎంపిపి పన్నూరు గీతా అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని ఎంపిడివో ఏ గిడ్డయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యు లు, కలెక్టర్, డివిజనల్ స్థాయి అధికారి, అధ్యక్షులు, సభ్యు లు, కో ఆప్టేడ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ వారు, శ్రీకాళహస్తి వ్యవసాయ కమిటీ, సింగల్ విండో అధ్యక్షులు, ముఖ్య కార్య నిర్వా హకారి, జిల్లా పంచాయతీ అధికారి,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విలేకరులు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 20 రకాల అంశాలపై చర్చిస్తారని తెలిపారు.

గ్రామీణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు : గ్రామీణ అభివృద్ధి వైసిపి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మండలంలోని ఎస్ఎస్‌బి పేటలో రూ.46 లక్షల గ్రామీణ నీటిపారుదల శాఖ నిధులతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన ప్రజల సంక్షేమం తో పాటు గ్రామ అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మధుసూదన్, ఎంపిడివో శ్రీనివాసులు , గ్రామీణ నీటిపారుదలశాఖ డిఈ దామోదర్ నాయుడు, వైసిపి మండల కన్వీనర్ కె.చలపతి రాజు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కెవిభాస్కర్ నాయుడు, వైసిపి ఉపాధ్యక్షులు రమేష్ రాజు, సుబ్రమణ్యం రెడ్డి, సర్పంచ్ మనోహర్, తోపయ్య, చెంగలరాయల్ రెడ్డి, పాల పద్మనాభం, సర్పంచ్ కిరణ్ కుమార్ నాయుడు, మోహన్, సూరిబాబు రెడ్డి, మండల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఈ నెల 26వ తేదీ నిర్వహించనున్న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి సంబంధించి స్వర్ణోత్సవ సంబరాల వాల్ పోస్టర్‌ను జి.వి.ఆర్ కన్వెన్షన్ హాల్ వేపగుంట సమీపంలో ఆహ్వాన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తిరుపతి జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి, మండల యుటీఎఫ్ నాయకులు చెంగల్ రాజు,ముని కుమార్ , ఆనంద్, నాగేంద్రప్రసాద్ ,కందల దేవరాజులు, బాబు, నాగజ్యోతి శాంతి, దాసరి మునెయ్య పాల్గొని ఆహ్వానించారు.

క్యాంటీన్ టెండర్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని క్యాంటీన్ కు నూతనంగా టెండర్ల దరఖాస్తులను ఈ నెల 29వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో వున్నాయని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు, ఆశావహులు ఈనెల 29వ తేదీ సాయంకాలం ఐదు గంటల లోపల వారి బిడ్ సబ్మిట్ చేయవచ్చని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు భార్గవి

కులగణనను పక్కాగా నిర్వహించాలి: తహశీల్దారు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో కులగణన సర్వే ను పక్కాగా నిర్వహిం చాలని తహశీల్దారు భార్గవి తెలి పారు. మండల తహశీల్దారు కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, వీర్వోలతో కులగణనపై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులగణనను సర్వేను సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో నిర్వహించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను ఫోన్ ద్వారా చేయాలన్నారు. సర్వేలో కుటుంబలో రేషన్ కార్డు వివరాలు, విద్య మరుగుదొడ్లు, తాగు నీరు గేదెలు, కోళ్లు, వంట గ్యాస్, లేదా కట్టెల పొయ్య తదితర వివరాలు కూడా నమోదు చేయాలన్నారు. సర్వేలో కుటుంబ సభ్యులు చెప్పిన కులం మాత్రమే నమోదు చేయాలన్నారు. కులానికి సంబంధించిన ఆధారాలు అడగకూడదని తెలిపారు. సర్వే పూర్తయిన తరువాత ఈకేవైసీ, బయోమెట్రిక్ తప్పని సరిగా చేయాలన్నారు పది రోజుల లోపు. సర్వేను పూర్తి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో త్రివిక్రమావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య సచివాలయ సిబ్బంది రెవెన్యూ విఆర్వోలు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ: టిడిపి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి- రామచంద్రపురం: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం 'బాబు ష్యూరిటీ.. భవిష్య త్ గ్యారెంటీ'లో భాగంగా ఆదరించాలని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి నానిని గెలిపించాలని ప్రజలను కోరారు. సాధారణ ఎన్నికల్లో తనను గెలిపించాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి కోరారు. మండలంలోని యాగప్ప రెడ్డి కండ్రిగ గ్రామంలో గురువారం నిర్వహించిన బాబు ష్యూరిటీ..భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక వైసిపి పాలనకు ప్రజలు చమర గీతం పాడాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి నానిని ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు. బాబు ష్యూరిటీ... భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి అందజేసి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు చేకూరి జనార్ధన్ చౌదరి, ఎం తిరుమలరెడ్డి కే నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్, ఎల్ సురేంద్ర నాయుడు, మహేష్ నాయుడు, రాజమాణిక్యం నాయుడు, గజేంద్ర నాయుడు, సుబ్రహ్మణ్య రెడ్డి, మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అండగా వుంటాం..

- బొమ్మల తయారీదారులకు పులివర్తి నాని హామీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): బొమ్మల క్వార్టర్స్ లో దశాబ్దాల కాలంగా వినాయక విగ్రహాల తయారీదారులకు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి జీవనోపాధి మరింత లాభం చేకూర్చేలా తగిన సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని హామీ ఇచ్చారు. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీ బొమ్మల క్వార్టర్స్ లో గురువారం 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అక్రమాలకు అధికారంలోకి వచ్చిన వెంటనే చెక్ పెడతామని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని, ప్రజలు తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టిడిపి అధ్యక్షులు ఈశ్వరయ్య, గోపీనాథ్, భాస్కర్ రెడ్డి, మహేశ్వరి, అనసూయ, రాంజీ, ఢిల్లీ బాబు, రామూర్తి, పార్వతమ్మ, జ్యోతికృష్ణ, రాధాకృష్ణ, పట్టాభి, గంగాధరం, జనసేన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా రక్షణ యాప్‌లపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మహిళా రక్షణ యాప్స్‌లపై అవగాహన పెరగాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక సంజయ్ గాంధీ కాలనీలోని మహిళలకు మహిళా రక్షణకు టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్స్ లపై గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ ఈ. కోనప్రభ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో సమాజంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ రోజురోజుకీ బాలికలు, మహిళల పై లైంగిక వేధింపులు, దాడులు, హత్యలు పెరిగిపోవడం బాధాకరమన్నారు. మహిళల రక్షణకు టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్స్‌లపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. బాలికలు, మహిళలు అకస్మాత్తుగా ఇబ్బందులలో పడినా, తాము ప్రమాదంలో ఉన్నామని భావించినా, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో అప్రమత్తంగా వ్యవహరించాలని ధైర్యంగా మహిళల రక్షణకై ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్ లను ఉపయోగించుకొని ప్రమాదం నుండి బయటపడాలన్నారు. మహిళల రక్షణకై ఉన్న 100, 112, 181, 139 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్స్ ఏపీ పోలీస్ సేవ యాప్, దిశ యాప్‌ల గురించి మహిళలకు అవగాహన కలిగించారు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్ ఎం.ఇంద్రాణి, డాక్టర్.ఎం సుచరిత పాల్గొన్నారు.

ఎంపిడివో ప్రజా సమస్యలు పరిష్కరించరా?: ఎంపిపి

సచివాలయ అధికారులను నిలదీస్తున్న ఎంపిపి భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - బాలాయపల్లి : సమస్యలు అడుగుతుంటే సమాధానం చెప్పకుండా ఎంపీడీఓ బంగ్లాకి వెళ్లాలని వెళ్లారని ఆమె ఎంపిడివో బంగ్లాకా లేక మండల ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకా..?' అని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం మండలంలోని నిండలి గ్రామంలో 'ఆంధ్ర రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి ?' కార్యక్రమం వైసిపి మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీరు సోమ శేఖర్‌ని గత ఏడాది పాము కాటు గురై మృతి చెందాడని, ఇంతవరకు ఎలాంటి సాయం అందించలేదని ఆయన తల్లి పుల్లమ్మ ఎంపీపీ దృష్టికి తీసుకురావడంతో ఆయన మాట్లాడుతూ ఎందుకు రాలేదు? వాలంటరీ కి అన్యాయం జరిగితే ఏమి చేస్తున్నారని సచివాల సిబ్బందిపై, ఎంపీడీఓ పై మండిపడ్డారు. దీంతో ఎంపీడీఓ మాట్లాడుతూ కుటుంబంలో ఒక్కరికే ప్రభుత్వం ప్రమాద బీమా ఇస్తుందని, ఎవరుపేరు ఆన్ లైన్ లో ఉంటుందో వారికి మాత్రమే వర్తిస్తుందని చెప్పారు. మేము చేసేది కాదు.. ప్రభుత్వ నిబంధనలు ఎవరి పేరుతో ఉంటే వారికి బీమా వస్తుందని చెప్పి బంగ్లాలో పని ఉందని వెళ్లడంతో ఎంపీపీ 'సమాధానం చెప్పకుండా ఎలా వెళతావు?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కన్నీరు పెట్టుకున్న డిజిటల్ అసిస్టెంట్

'వాలంటీరుకి ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందించకపోవడం ఏమిటీ?..మీరు ఏం చేస్తున్నారు?' అని సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ పై మండిపడ్డారు. తాము చేసేది ఏమీ లేదని, వాలంటీరు వద్ద లాగిన్ ఉండేదని, ఆ లాగిన్ లో నమోదయిన వారి పేరుపై బీమా వస్తుందని చెప్పారు. ఎంత చెప్పినా వినకుండా వారిని నీల తీయడంతో కన్నీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు : మండలంలో కారూరు పంచాయ తీలో రూ.40 లక్షలతో నూతనం గా నిర్మించిన సచివా లయాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ని సర్పంచ్ నారాయణమ్మ, వైసిపి వల కన్వీనర్ కె.చలపతి రాజు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కె.వి.భాస్కర్ నాయుడు పూలమాలలు శాలువ కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పరిపాలన ప్రజల చెంతకు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో 40 లక్షల వ్యయం తో నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్, ఎంపిడివో శ్రీనివాసులు, వైసిపి ఉపాధ్యక్షులు రమేష్ రాజు, సుబ్రమణ్యం రెడ్డి, రాజా తోపయ్య పాలపద్మనాభం మెహన్ విజయ్ త్యాగరాజు సర్పంచ్ కిరణ్ కుమార్ నాయుడు సూరిబాబు రెడ్డి మండల స్థాయి అధికారులు ఏపీఎం వనిత మారియమ్మ ప్రకాష్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

In The Court of the Senior Civil Judge of Tirupati
O.S.No.133/2022
C.Rajeswari ...Plaintiff
Vs
S.Suseela & another ...Defendents
SUIT SUMMONS TO THE DEFENDANT NO.2
D2) S.Prasad Naik S/o Somla Naik
D.No. 20-1-416/18B1, Subhash Nagar,
Korlagunta,Tirupati Town & Mandal
పై దావా వాది 01.11.2020 తేదిన 1, 2 ప్రతివాదులు అయిన మీరు తీసుకొన్న అసలు + వడ్డీ రాబట్టు కొనుటకు పై దావాను వేసియున్నారు. సదరు దావా నందు 2వ ప్రతివాది అయిన నీ యొక్క హాజరు నిమిత్తం **21.12.2023** తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన 2వ ప్రతివాది అయిన నీవు పై కోర్టుకు ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా గాని హాజరై నీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. 21.12.2023
కె.పురుషోత్తంరెడ్డి
వాది తరపు న్యాయవాది, తిరుపతి

In The Court of the Senior Civil Judge of Tirupati
I.A.No.543/2022, O.S.No.133/2022
C.Rajeswari ...Petitioner/Plaintiff
Vs
S.Suseela & another ...Respondents/Defendents
IA NOTICE TO RESPONDENT NO.2
D2) S.Prasad Naik S/o Somla Naik
D.No. 20-1-416/18B1, Subhash Nagar,
Korlagunta,Tirupati Town & Mandal
పై దావాను పిటీషనర్/వాది 01.11.2020 తేదీన 1, 2 రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీరు తీసుకొన్న అసలు + వడ్డీ రాబట్టుకొనుటకు పై దావా వేసియున్నారు. సదరు దావా నందు ఐ.ఎ.నెం.543/2022 అను అటాచ్‌మెంట్ పిటీషన్ రెస్పాండెంట్స్ అయిన మీ యొక్క స్థిరాస్తిని జప్తుకు వేసియున్నారు. సదరు ఐ.ఎ. నందు 2వ రెస్పాండెంట్ అయిన నీవు తేది. 21.12.2023న పై కనిన కోర్టుకు ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా గాని హాజరై నీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. 21.12.2023
కె.పురుషోత్తంరెడ్డి
వాది తరపు న్యాయవాది, తిరుపతి

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనే సీఎం కావాలి: ఎంపిపి

ప్రజాశక్తి -కేవిబిపురం: కెవిబి పురం మండలంలోని కోవనూరు సచివాలయ పరిధిలో 'జగనే ఎందుకు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలి?' అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా నందకుమార్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కార్పొరేట్ విద్య,

మాట్లాడుతున్న ఎంపిపి మునిలక్ష్మినందకుమార్

వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ వైసిపి అధికారంలో కి రావాలన్నారు. గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేర్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న వ్యక్తి జగన్ ఒక్కరేనన్నారు. అర్హులైన పేదలందరికీ కార్పొరేట్ విద్య, వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కే దక్కుతుందన్నారు. టిడిపి హయాంలో ఉద్యోగాలను భర్తీ చేయలేక నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మోసం చేశారని కానీ జగన్‌మోహన్ రెడ్డి వాలంటీర్లను, సచివాలయ ఉద్యోగులను నియమించి ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం కోవనూరు సచివాలయం పక్కన పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ చంద్రయ్య, తహశీల్దార్ శ్రీదేవి, సర్పంచ్ పెంచలయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వెంకటగిరి రూరల్ : సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని వెంకటగిరి మండల సోమసాని గుంట పంచాయతీ సచివాలయంలో జరిగిన 'ఆంధ్రప్రదేశ్ కు ఎందుకు జగనే కావాలి?' అనే కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు కాల్తీరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి? అనే విషయాన్ని ప్రతి ఇంటి కీ వెళ్లి ప్రజలకు వివరించి 2024 ఎన్నికల్లోనూ జగన్‌మోహన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ఈరి పెంచలయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి, సచి వాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. **ఏర్పేడు:** 'ఆంధ్ర ప్రదేశకి జగన్ ఎందుకు కావాలి'?' అనే కార్యక్రమం మేర్లపాక గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేర్లపాక సర్పంచ్ కే .గంగాధర్, ఏర్పేడు ఎంపిటిసి భరత్ కుమార్, కో ఆప్షన్ నెంబర్ బత్తిశెట్టి, వైసిపి మండల అధ్యక్షులు కోనాటి రమణ యాదవ్, వైస్ ఎంపీపీ తిరుపతి జనార్ధన్, చిందేపల్లి సర్పంచ్ పెంచలయ్య, వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగార్జున రెడ్డి, శంకరయ్య, బట్టి మస్తాన్, చంద్ర, పోతు గుంట గురవారెడ్డి, హరినాథ్ రెడ్డి, పాతవీరాపురం మాజీ ఎంపిటిసి మునిరత్నం రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండారుపల్లి మునికృష్ణారెడ్డి, ఏర్పేడు సర్పంచుల సంఘం అధ్యక్షులు పిల్ల పాలెం శివయ్య, ఈశ్వర్, రమేష్, ఏర్పేడు మండల వైసీపీ నాయకులు ,కార్యకర్తలు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోట : వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. కోట మండలంలోని సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి?' అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి స్థానిక ప్రజలకు ఉప్పల ప్రసాద్ గౌడ్ వివరించారు. అనంతరం కోట బిట్ 3 ఎంపిటిసి షేక్ మొహబీన్ బాష మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం ని చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కష్టపడి నిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ లగాటి సంపత్ కుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఉప్పల షయ్య గౌడ్, పంచాయతీ సెక్రటరీ అల్లాబక్షు పాల్గొన్నారు.